తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

www.siddipetpower.com

ఆదివారం 02-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 43 వెల : 06 రూ

# పవిత్ర రంజాన్ మాసం

## శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు..



# పంటల బీమా పథకం అమలు చేయాలి

## రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు మారెడ్డి రామలింగా రెడ్డి

సిద్ధిపేట పవర్ దినపత్రిక: పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించే విధంగా పంటల బీమా పథకం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మాట్లాడారు. వరి పంటకు దోమపోటు, అగ్గి తెగులు, వడగండ్ల వారాలతో కోలుకోలేని విధంగా రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని. పంట బీమా అమలు చేయకపోవడం వల్ల అప్పుడు రైతులు ఎంతో నష్టపోయారని గుర్తు చేశారు. పంటల బీమా పథకం అమలులో ఉంటే రైతు ప్రభుత్వం దయదాక్షిన్యాల పైన ఆధారపడాల్సిన అవసరం లేకుండా తన హక్కుగా పూర్తి నష్టపరిహారం పొందుతాడని పంటల బీమా పథకం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంటల వల్ల నష్టంతో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు. రాష్ట్రంలో పంట రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట నష్టం జరిగినప్పుడు రైతులను పూర్తి స్థాయిలో ఆదుకునే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొత్కె లక్ష్మయ్య, యాదం రావు, సంతోష్ రెడ్డి, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నర్మేట పాఠశాలలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం

సిద్దిపేట పవర్ మార్చ్ 01: నర్మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెటలో స్వయం స్వ పరిపాలన దినోత్సవం నిర్వహించినైనది. పాఠశాలలోని విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించడమైనది అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు వారి సోదరులు చేసిన విద్యాబోధనపై అభిప్రాయాలు తెలియజేస్తూ చాలా చక్కగా బోధించారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు టీచర్లుగా వ్యవహరించిన విద్యార్థి ఉపాధ్యాయులు వారి అభిప్రాయాలను తెలుపుతూ విద్యాబోధన చాలా కష్టతరమైన బాధ్యత అని దాన్ని చాలెంజ్గా తీసుకుంటే తప్ప నెరవేర్చలేమని అంతటి గొప్ప బాధ్యతనునెరవేర్చి మనల్ని తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు రుణపడి ఉంటామని తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనాటి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భావి జీవితంలో కూడా మీరందరూ ఉపాధ్యాయ వృత్తిలో రాణించి అందరికీ మంచి పేరు తేవాలని తెలిపారు పాఠశాల విద్యను ఎవరైతే సద్వినియోగం చేసుకుంటారో వారు జీవితంలో రాణిస్తారని మార్గ నిర్దేశం చేశారు ఈ సమావేశంలో మాజీ పాఠశాల చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం ఏ సత్యనారాయణ గణపతి అశోక్ కుమార్ ప్రభాకర్ రెడ్డి కనకయ్య మన్మోహన్ రెడ్డి జనార్దన్ రెడ్డి గఫూర్ అశోక్ త్రివిక్రమ శర్మ సత్యనారాయణ మంగమ్మ భాగ్యలక్ష్మి సిఆర్పి రేణుక పాల్గొన్నారు ఈరోజు జిల్లా విద్యాధికారిగా వ్యవహరించిన పిల్లి శ్రీజ ఎంఈఓ గా జస్వంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మాన్విక ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా అశ్విత వ్యవహరించారు.



# అక్రమంగా అరెస్టు చేసిన మూలవాసి బచావో మంచ్ నేత రఘు మీడియామిని వెంటనే విడుదల చేయాలి

## పౌర హక్కుల సంఘం నేతల డిమాండ్

సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఫిబ్రవరి 27న అక్రమంగా అరెస్టు చేసిన మూలవాసి బచావో మంచ్ నేత రఘు మీడియామిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ భూపతి డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 2024 అక్టోబర్ 30న మూల్వాసి బచావో మంచ్ను నిషేధించింది. నిషేధం తర్వాత నాలుగునెలల తర్వాత ఫిబ్రవరి 27న ఛత్తీస్ ఘఢ్, దంతెవాడ జిల్లాలో రఘుమిడియామిని అరెస్ట్ట చేయడాన్ని పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది. పౌరహక్కులసంఘం నిషేధం విధించడాన్ని ఖండిస్తూనే నిన్న అక్రమంగా అరెస్టు చేసిన రఘుమియమిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాస్వామికంగా, గాందేయవాదంగా, శాంతియుతంగా ఉద్యమిస్తున్న మూల్అవాసి బచావో మంచ్ అనేక నిర్బంధాలను, అరెస్టులను ఎదుర్కుంటూనే 35 చోట్ల అందోళలను కోసాగిస్తున్నారు. ఈ మంచ్ నాయకుడిని ప్రత్యక్షంగా ఎన్ఐఏ అరెస్టు చేయడమనేది పూర్తిగా ప్రభుత్వం చట్టబద్ధంగా పాలన చేయడం లేదనేది సత్యం. చతిస్ ఘఢ్లో 35 ఆదివాసి సంస్థలతో ఏర్పడ్డ మూలవాసి బచావో మంచ్ కు నేతృత్వం వహిస్తున్న రఘు మీడియామీని నిన్న దంతేవాడలో చత్తీస్ ఘడ్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఆదివాసి ప్రాంతాల్లో ఒకవైపు కగార్ పేరుతో ఆదివాసుల హత్యకాండ, మరొకవైపు ప్రజాసంఘాల శాంతియుత ఆందోళన కొనసాగిస్తున్నా ఆదివాసి ఉద్యమాలపై తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తూ ఇప్పటికే అనేకమందిని హత్య చేశారు. ఆదివాసీల ప్రాథమిక హక్కుల అణివేతకు వ్యతిరేకంగా మూలవాసి బచావో మంచ్ కొనసాగిస్తున్న ఆందోళనకు బయట ఉన్న ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు మద్దతునివ్వాలని ఒక ఎనిమిది నెలల క్రితం హైదరాబాదుకు వచ్చి ప్రముఖ పత్రిక సంపాధకులతో మాట్లాడి తన ఇంటర్వ్యూను ఇవ్వడం జరిగింది. కొనసాగిస్తున్న నిర్బంధాన్ని ప్రపంచానికి తెలియజేసినందుకు సాకుగా తీసుకున్న ప్రభుత్వాలు అక్టోబర్ 30, 2024న మూలవాసి బచావో మంచ్ను నిషేధించడం జరిగింది. అప్పటి నుండి మూలావాసి బచావో మంచ్ కార్యక్రమాలు ఒక మేరకు నిశ్శబ్దానికి గురయ్యాయి. ఈ స్థితిలో దంతవాడలో నిన్న రఘు మీడియామిని అరెస్ట్ చేయడాన్ని పౌర హక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తూ అతన్నీ వెంటనే విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూనే ఒక ప్రజాస్వామ్యంగా పనిచేస్తున్న మూలావాసి బచావో మంచిపై నెలకొల్పిన నిషేధాన్ని ఎత్తివేయాలని కూడా పౌర హక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నది.




# అమరుల త్యాగాలు వృధా కాలేదు..

- మాదిగ జాతి మీకు రుణపడి ఉంటుంది..
- ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నాయకులు శ్రీనివాస్, పరశురామ్

సిద్దిపేట పవర్ దినపత్రిక: మూడు దశాబ్దాలుగా జరిగిన మహెూత్తరమైన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలను వదిలిన అమరుల త్యాగాలు వృధాగా పోవని జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్, సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ లు అన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాధికారం దిశగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా జరిగిన పోరాటంలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా, గాంధీభవన్ తగలబెట్టిన ఘటనలో మంటల్లో కాలిపోయిన అమరులతో పాటు.. వివిధ సందర్భాలలో బలైనటువంటి మరి కొంతమంది అమరుల సాక్షిగా వారు కలలుగన్న జాతి లక్ష్యమైన ఎస్సీల ఏబిసిడి సాధించుకున్నామన్నారు. కొన్ని వేల సంవత్సరాల తరాల భవిష్యత్తు కోసం పాటుపడ్డ వారి అమరత్వానికి యావత్ మాదిగ జాతి ఉన్నంతకాలం రుణపడి ఉంటుందని తెలిపారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకుపోతూ ఆత్మగౌరవం, హక్కులు సాధించుకున్నామని, భవిష్యత్తులో యావత్ మాదిగ జాతి మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతి కోసం వీరమరణం పొందిన అమరవీరులకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్ మాదిగ ఎం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్, ఎమ్.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు, %మీరా% జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి శ్రీహరి,ఎం ఎస్ పి కార్యదర్శి కొలిమి మల్లేశం, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బింగి పవన్ కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బయ్యారం ఇస్తారి, బాబు, బాకూరి అశోక్, దాకాని యాదగిరి ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు జువ్వన్న ప్రసాద్, గుడి కందుల నరేష్. బయ్యారం యాదగిరి. బోయగూడా అశోక్, బండారి శ్రీను, మల్లేశం, రవి, రాజు పాల్గొన్నారు.



సిద్ధిపేట పవర్

02-03-2025

# సిద్దిపేటలో ఘనంగా బాల్యమిత్రుల ఆత్మీయు సమ్మేళన

సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేటలో బాల్యమితుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 35 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న బాల్య ఆత్మీయ మిత్రులు తమ చిన్ననాటి మధురానుభూతిలను . ఆత్మీయతను పంచుకున్నారు. మూడున్నర దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ మిత్రులు ఒకరి ఒకరిని ఒకరు చూసుకుని పరస్పర పరిచయాలు చేసుకొని. ఆ లింగనం చేసుకుంటూ తమ ఆత్మీయతను పంచుకున్నారు. పాఠశాలలో చదువుకునే రోజుల్లో తాము చేసిన కొంటే చిలిపి చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ముఖ్యంగా ఈ బాల్య ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాటుచేసిన వినోద్ మొదని ని పలువురు అభినందించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి అమెరికా దేశం నుండి విచ్చేసిన గోపి సిరినేని. దేవేందర్ రెడ్డి, రాజేందర్.







జ్ఞానేశ్వర్ లు వచ్చి. సిద్దిపేట తో వున్న అనుబంధాన్ని.. ఆప్యాయతలు పంచుకున్నారు. తాము ఎంత ఎత్తు కు ఎదిగినప్పటికి తమ పుట్టిన నేలను. బాల్య మిత్రులు చూస్తే తమకు ఎంతో సంతోషం కలిగినదన్నారు. తామెంత సంపాదించినప్పటికీ కలగనీ సంతృప్తి తమ బాల్యమితులను కలుసుకోవడం కలిగిందన్నారు. పాఠశాల 1988 బ్యాచ్ ద్వారా సేవ కార్యక్రమంలో చేపడతామన్నారు. తమకు తమకు పరస్పర సహకారం చేసుకోవాలన్నారు. వివిధ సేవ కార్యక్రమాల్లో తమ వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. తమన్నంతటిని ఒక వేదిక మీద చేర్చిన తమ మిత్రుడు వినోద్ మొదానీ నీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఏటా ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడానికి వచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుందామన్నారు అనంతరం నిర్వాహకులను ఆత్మీయ సమ్మేళనం మేమేంటోలు ఇచ్చి సన్మానించారు. అనంతరం ఆట పాటలను నృత్యాలతో అలరించారు.. ఈ కార్యక్రమంలో మిత్రబృందం వంశీధర్ రావు ,సురేందర్ అశోక్ సిద్ధులు. పాండు. నరేందర్ ఫయాజ్. కొండల్, బి ఎల్ శీను. మోహిన్ బాబా. నర్సింగరావు. సత్యనారాయణ. ఆనంద్. ఉత్తంరావు కనకయ్య రాజ్ బహదూర్. రాజేష్. ఓం ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులకై పోరాడుదాం..!

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి..!!

సిద్ధిపేట పవర్ దినపత్రిక: దేశంలో ఆదివాసులపై జరుగుతున్న హత్యాకాండను నిరసిస్తూ సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు రాగుల భూపతి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పౌరహక్కుల సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అత్యంత ప్రత్యేక పంథాలో జరిగిన పోరాటాలే గిరిజన పోరాటాలుగా మనందరికీ తెలుసనీ,ఇప్పుడు దేశంలోని గిరిజనులను ఎన్కౌంటర్ల పేరు మీద నిర్మూలించి, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లోని చతిస్గడ్, ఒడిశా, మహారాష్ట్ర, జార?ండ్, మధ్యప్రదేశ్ అటవీ ప్రాంతాలలో ఉన్నటు వంటి సహజ వనరులైన, భూమి, అటవీ సంపద, భూమి లోపల గల ఖనిజ సంపదలను దోచుకోవడానికి కేంద్రంలో గల బీజేపీ పార్టీ ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులపై అంతిమ యుద్ధం ప్రకటించి గిరిపుత్రులను నిర్మూలించి ప్రకృతి సంపద దోచుకొని కార్పోరేట్ సంస్థలకి అప్ప చెప్పాలని చూస్తుందని భారత రాజ్యాంగం గిరిజన ప్రజల




కోసం కల్పించిన హక్కులను ఇతర చట్టాలను తుంగలో తొక్కుతున్న దన్నారు.బావ సారూప్యత ఆలోచన కలిగిన సంఘాలతో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఏర్పాటు చేసుకొనే అనివార్యమైన బాధ్యత ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్ పేరుతో ఇప్పటివరకు నాలుగు వందల ముప్పై నాలుగు మందిని హత్య చేశారని, గిరిజన ప్రాంతాలలోని సహజవనరుల దోపిడీనీ ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు గారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజనుల పై కక్ష కట్టిందని, రాజ్యాంగం ప్రసాదించిన, హక్కులను, గిరిజన చట్టాలను, కాలరాస్తూ, అమాయకులైన గిరిజనులను ఎన్ కౌంటర్ల పేరున హత్య చేస్తూ, గిరిజన ప్రాంతాలలో గల అటవీ సంపద, భూగర్భ వనరులను, దోచుకుని, కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికె గిరిజనులను ఆపరేషన్ కగార్ పేరున ఊచ కోత కోస్తున్నారని, హత్య చేస్తున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, గిరిజనుల హక్కుల గురించి మాట్లాడే వారిని కూడా అర్బన్ నక్సలైట్లుగా, ప్రచారం చేస్తుందని, ఇది మోడీ/అమిత్ షా బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రచారం రాజ్యాంగ విరుద్ధ ప్రచారం అన్నారు, ఈ రాజ్యాంగ విరుద్ధ పాలనను, ఆపడం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు, గిరిజనుల హక్కులకు మద్దతు ఇవ్వడం అంటే భారతదేశ ప్రకృతి సంపదలైన అటవీ, ఖనిజ, సంపదలను రక్షించడమే అన్నారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక సిద్దిపేట జిల్లా కమిటీని ప్రకటించారు.జిల్లా కో.ఆర్డినేటర్ గా రాగుల భూపతి,జిల్లా కన్వీనర్లుగా సత్తయ్య,శ్రీకాంత్, బాబు రావ్,మల్లారెడ్డి,దుర్గ రాములు,కేసరి ఎల్లం,కృష్ణ,నర్సింలు,ఆనంద్,భూపతి, జగన్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎం రాష్ట్ర కన్వీనర్ చంద్రమౌళి, పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్, జర్నలిస్ట్ యునియన్ అధ్యక్షులు రంగాచారి, సీనియర్ న్యాయవాదులు సాయిబాబా,బాబురావు, జనార్ధనరెడ్డి, వెంకటేష్, విశ్రాంత ఉపాధ్యాయులు దారం మల్లారెడ్డి, నారాయణరెడ్డి,వివిధ ప్రజా సంఘాల నాయకులు గుర్రాల శ్రీనివాస్, గ్యాదరి జగన్, రోమాల బాబు, గంగిరెద్దుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గడ్డం వెంకటయ్య, బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర నాయకులు కనకయ్య, కవి రచయిత సిద్దంకి యాదగిరి, గాయకులు భీమసేన, ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు జి.సత్తయ్య, పీ.డీ.ఎం జిల్లా కన్వీనర్ దుర్గ రాములు, సిసిసి నాయకులు అందె ప్రవీణ్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కీసర ఎల్లం, బీడీఎస్ఎఫ్,పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దబ్బేట ఆనంద్, గ్యార గణేష్ ,జాలిగామ ఆనంద్ , అశోక్,అనిల్,యాదగిరి,భూపాల్,రాజ్ కుమార్ ,బ్రహ్మం,కమలాకర్ రెడ్డి,యాదగిరి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మేఘాన్నై కురుస్తూనే ఉన్నా

అమ్మ మనసు నాలో పెనవేసుకుంది
నాన్న చెమట విలువ నా శరీరానికంటింది
మట్టితనం అబ్బింది
చెట్ల గాలిని శ్వాసగా మార్చుకున్న వాన్ని
మనసు ఎల్లప్పుడూ తడిగా ఉంచుకోవడం
మనిషిగా బతకడం అని నమ్మిన వాన్ని
కన్నీటి చెలిమలు ఎవరు తవ్వినా
కాలువలు ఎక్కడ పారినా
స్పందన కొట్టుకునే గుండె ఆవిర్లను పీల్చి
మేఘమై కురుస్తూనే ఉంటది
ఆపద అణువంతైనా తీర్చడానికి
మాటలతో చేయూత, ఆదుకునే దిశగా కదలికలు

పెరట్లో పెంచుతున్న పూల మొక్కలు
దాహంతో గొంతెండిపోయి
మెదలిరిచినట్టు తల వాలుస్తే
గుండె కుండకు చిల్లులు పడ్డ బాధ
మేఘమై కురువలేనప్పుడు
మొక్క మొక్కకు చెంబెడు నీళ్ల చేయూత

పక్షి రెక్కలు కట్టేసినప్పుడు
కాళ్లకు తాడు కట్టి బాతుల స్వేచ్ఛ హరించినప్పుడు
చెట్టు మెడపై గొడ్డలి వేలాడుతున్నప్పుడు
చెత్త కుప్పలో పడేసిన చంటి పాప ఏడ్పులకు
ముళ్ళకంప మీద పడ్డట్టు మనసు దుఃఖం
కంటి మేఘాలు కురుస్తుంటాయి
మానవత్వం విత్తు మొలకెత్తుతుంది

మేఘాలు తెల్లజెండా ఎత్తుకొని తిరిగినప్పుడు
ఆశలు చిన్న గాలికే కొట్టుకుపోతాయి
నిండుకుండలా, ప్రసవానికి సిద్ధమైన గర్భిణీలా
భూమి తలపై వేలాడుతున్నప్పుడు
ఎండిన గొంతుల సంగీతానికి చలించి
చినుకుల ఆలింగనాలతో ఆత్మ బంధువులైతవి



కొమురవెల్లి అంజయ్య
సిద్దిపేట సీనియర్ జర్నలిస్ట్

## పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



సిద్ధిపేట పవర్ దినపత్రిక: గురువన్న పేట గ్రామ లో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బోర్డు పరీక్షల కు ఉపయోగపడే పెన్నులు , ఎగ్జామ్స్ సరిపడా మెటీరియల్ ఇచ్చారు ఇప్పుడు జరగబోయే పరీక్షలలో మన పాఠశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అలాగే జిల్లాలో మొదటి స్థానం రావాలని విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించరు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

- ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడి.
- పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీసు.
- ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలన్న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ.
- తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో చర్యలు.



# యుపిఎస్ పేరుతో ఉద్యోగుల భవిష్యత్తు కార్పొరేట్లకు తాకట్టు

- నేటి యుపిఎస్ పై యుద్ధభేరిని ఉద్యోగ ఉపాధ్యాయులు విజయవంతం చెయ్యాలి
- సిపిఎస్ తో ఉద్యోగుల జీవితాలు దుర్భరం
- టీఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్

సిద్ధిపేట పవర్ దినపత్రిక: యుపిఎస్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు తాకట్టు పెడుతుందని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిన్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిద్దిపేట అర్బన్ మీడియా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ వద్దంటూ రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ద కాలంగా పోరాటం జరుగుతున్నదని కొత్తగా యూపీఎస్ పేరుతో ఉద్యోగుల




భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడుతుందన్నారు. దీనివల్ల ఉద్యోగుల జీవితాలు మరింత దుర్భరం అవుతాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి గాని ఉద్యోగులకు గాని యుపిఎస్ విధానంతో భద్రత కల్పించబోదని తెలిపారు. యూపీఎస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనీ, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని సీపీఎస్ నుంచి యూపీఎస్ కు వెళ్లే విధానాన్ని అదే శాఖ తయారు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలను వాటి హక్కులను కాలరాయడమే అవుతుందనీ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తెలంగాణ హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో యూ పి ఎస్ పై యుద్ధభేరికి రాష్ట్రంలోని రెండు లక్షల యాభై వేల సిపిఎస్ ఉద్యోగ ఉపాద్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యూపీఎస్ పై యుద్ధభేరి గోడపత్రికను ఆవిష్కరించారు.